కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

# BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 | సంచిక -205 | తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | 06-08-2026 | గురువారం | పేజీలు : 4



# ఏపీ ఎజెండా
# తెలంగాణ ఆందోళన


- జీఆర్ఎంబీ ఎజెండాపై హరీశ్ ఫైర్
- రేవంత్ మౌనం ఎందుకని ప్రశ్న
- ఏపీ కుట్రలకు కాంగ్రెస్ సహకారమా?
- ఏడు ప్రాజెక్టులపై రద్దు కుట్ర
- తెలంగాణ హక్కులపై దాడి: హరీశ్
- 'గురుదక్షిణ' కోసమే మౌనమా?
- బీజేపీ వెంటనే స్పందించాలి
- ప్రాజెక్టుల రద్దు అంటే రాష్ట్రానికే నష్టం
- పోరాటానికి సిద్ధం: బీఆర్ఎస్ హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ద్రోహం తలపెట్టాలని చూస్తే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టు అనుమతులపై పక్క రాష్ట్రం కుట్రలు చేస్తుంటే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు ఉరివేస్తోందని ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న జరగబోయే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాను చూస్తే అది కేవలం ఏపీ కోసమే జరుగుతున్నట్లు అనిపిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిపై సాధించిన ఏడు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తే, వాటిని జీఆర్ఎంబీ తన ఎజెండాలో చేర్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

మిగతాది 2 లో..

# హైడ్రాలో ఫోర్జరీ కలకలం

- రంగనాథ్ సంతకం నకిలీ
- ఎనిమిది కాలేజీలపై చర్యలు
- నకిలీ ఎన్‌వోసీలు బహిర్గతం
- ఇంటర్ బోర్డు తనిఖీల్లో వెలుగు
- పోలీసులకు హైడ్రా ఫిర్యాదు
- గుర్తింపు రద్దుకు డిమాండ్



HYDERABAD DISASTER RESPONSE AND ASSET PROTECTION AGENCY.
7th Floor, Buddha Bhavan, Ranigunj, Secunderabad – 500 003

No.126/COM/HYDRAA/DM/2026 Date: 04.07.2026

To
The Station House Officer,
Lake Police Station,
Hyderabad Police Commissionerate.
Sir,

Sub: HYDRAA – Disaster Management Wing – Complaint Regarding the Submission of Fake, Forged and Fraudulent Fire No Objection Certificates (Fire NOCs) by Certain Private Junior Colleges – Request for Registration of Criminal Case against the culprits and take up the Investigation - Reg.

Ref: 1. G.O. Ms.No.99, Municipal Administration & Urban Development (GHMC.I) Department, Dated: 19.07.2024.
2. Application received from Gorlapally Suresh vide Inward no. 1030, O/o Commissioner, HYDRAA, Dated: 26.02.2026.
3. Lr. Rc. No.126/COM/HYDRAA/DM/2026, Dated:29-04-2026 of the Commissioner, HYDRAA.

*****

It is brought to your notice that, as per the powers delegated vide the 1st reference cited, HYDRAA is empowered to inspect and issue Fire No Objection Certificates (Fire NOCs) to Non-High-Rise Buildings, as entrusted by the Director General, Telangana Fire Disaster Response, Emergency and Civil Defence Department, under the provisions of the Telangana Fire Services Act, 1999, within the jurisdiction of the Telangana Core Urban Region (TCUR), comprising the limits of the Greater Hyderabad Municipal Corporation (GHMC), Cyberabad Municipal Corporation, and Malkajgiri Municipal Corporation. Accordingly, several junior college managements have been submitting applications to HYDRAA for obtaining valid Fire NOCs.

2. Vide 2nd reference, this office has received a complaint from Sri Gorlapally Suresh against **Haindavi Junior College, Barkatpura, Hyderabad**, alleging the submission and use of fake/fabricated Fire NOCs. After verification of available record in our office it is established that the submitted NOC is fake/fabricated. Further, it has come to the notice of this office that certain junior college managements within the TCUR jurisdiction have submitted fabricated, forged, and fake Fire NOCs, falsely claiming them to have been issued by HYDRAA and GHMC, to the District Intermediate Education Officers (DIEOs) for obtaining academic affiliations and operational permissions.

3. In this connection, vide reference 3rd cited, a letter was addressed to the Secretary, Telangana Board of Intermediate Education (TGBIE), Hyderabad with a request to share the Fire NOC copies submitted by the junior college managements for the academic years 2025-26 and 2026-27 to this office for verification of the genuineness of the said certificates. Consequent to this request, the District Intermediate Education Officers of Hyderabad, Rangareddy, Medchal-Malkajgiri and Sangareddy Districts forwarded a total number of 76 Fire NOCs to this office for verification of genuineness which are submitted by the different junior colleges. Upon verification of these 76 Fire NOCs with the records of this office, 07 Fire NOCs were confirmed to be entirely fake/forged and a letter was addressed to the concerned District Intermediate Education Officers with a request cancel the permission/affiliation of 07 Junior Colleges who have submitted fake/forged Fire NOCs.

::2::

4. The details of the junior colleges that submitted these fraudulent Fire NOCs are tabulated below:

| Sl. No. | Letter Number, Date & Received From | College Code | Name of the Junior College & Address | Fake/Forged NOC Details |
|---|---|---|---|---|
| 1 | Rc. No. RTI/DIEO/HYD/2026, Dated: 22-02-2026 | – | Haindavi Junior College, H.No. 3-4-760/8, Barkatpura, Hyderabad | Rc.No.4049/AD/FPWG HMC /2025, Dated: 28-08-2025. |
| 2 | Rc. No. DIEO-HYD/Fire-NOC/Verification/2026-27, Dated:30-05-2026 | 60282 | Resonance Junior College, 7-1-621/260/a &b, DS Building, S R Nagar, Near Old Police Station, S R Nagar, Hyderabad. | Rc.No.147/COMM/HYDRAA/2026, Dated:27-02-2026. |
| 3 | | 60319 | Priyanka Junior College For Girls, 12-2-831/7 Varada Complex, Mehdipatnam | Rc.No.172/COM/HYDRAA/2026, Dated:24-03-2026 |
| 4 | | 61328 | Mothers Girls Jr, College, Vidyanagar, Hyderabad. | Rc.No.165/COM/HYDRAA/2026, Dated:27-02-2026 |
| 5 | | 61345 | Sri Chandra Jr. College, Door No. 18-9-28/A/4 to 7 and 18-9-28/B/5 and 18-9-28/C 1 to 6, Chandrayangutta, Hyderabad. | Rc.No.1170/COM/HYDRAA/2026, Dated:17-02-2026 |
| 6 | Rc. No. DIEO-HYD/Fire-NOC/Verification/2026-27, Dated:11-06-2026 | 61238 | New Era Jr. College, H. No.1-8-448 & 449, Chikkadpally, Hyderabad. | Rc.No.159/COM/HYDRAA/2026, Dated:27-02-2026 |
| 7 | Rc. No. DIEO-RRD/Fire-NOC/Verification/2026-27, Dated 05-06-2026 | 58513 | Shaheen Jr. College, Shivarampally | Rc.No.295/COM/HYDRAA/2026, Dated:31-03-2026 |
| 8 | Rc. No. 31/DIEO-SRD/2026, dated: 25-05-2026 | 49229 | Vasista Jr. College, Tellapur, RC Puram, Sangareddy District. | Rc.No.258/COMM/HYDRAA/2026, Dated:26-05-2025. |

The copies of the letters forwarded by the respective District Intermediate Education Officers, the fabricated Fire NOCs submitted by the colleges, and other supporting documents referenced above are enclosed herewith for your immediate perusal. Given the gravity of the offense, which involves the counterfeiting of government records and compromising public safety, you are requested to register a criminal case under the relevant provisions of the law against the managements of the aforementioned junior colleges. Furthermore, a thorough investigation may be initiated to identify and apprehend the individuals involved in the creation, fabrication and distribution of these forged certificates, ensuring they are brought to justice.

Encl:
1. G.O Ms No.99 of MA&UD (GHMC.I) Department, Dated:19-7-2024.
2. Application received from Gorlapally Suresh vide Inward no. 1030, O/o Commissioner, HYDRAA, Dated: 26.02.2026.
3. Lr. Rc. No.126/COM/HYDRAA/DM/2026, Dated
HYDRAA.
4. 8 No's fake NOC's

Received on 4-07-2026 at 17:30 hours

Response – Asset Protection Agency, Hyderabad.

Copy Submitted to Commissioner, HYDRAA for Information.

2 లో

**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** హైదరాబాద్ మహానగరంలో అత్యంత శక్తివంతమైన ఏజెన్సీగా మారిన హైడ్రా పేరుతో భారీ అక్రమాలు వెలుగులోకి రావడం కలకలం రేపింది.

# కస్తూర్బా గాంధీ టీచర్లపై సస్పెన్షన్ వేటు!



2 లో

- విద్యార్థినులతో మసాజ్ చేయించుకున్న టీచర్
- తల్లిదండ్రుల ఆగ్రహంతో అధికారుల విచారణ
- హిందీ టీచర్ రూపారాణిపై సస్పెన్షన్
- ప్రిన్సిపల్ రెహనాపైనా శాఖాపరమైన చర్యలు

# హింసాత్మక చర్యలొద్దు సుప్రీంకోర్టు కీలక సూచన

- విద్యార్థుల పట్ల సంయమనం
- శాంతియుత నిరసనలకు మద్దతు
- విద్యార్థుల మాట వినండి
- భద్రతా దళాలకు సూచనలు
- హింస మరింత ప్రమాదం



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** శాంతియుత నిరసనలు తెలిపే యువ విద్యార్థుల పట్ల అధికారులు, భద్రతా దళాలు అత్యంత సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. హింసను అదుపు చేసేందుకు బలగాల ద్వారా హింసాత్మకంగా ప్రతిస్పందించడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అత్యున్నత ధర్మాసనం అభిప్రాయపడింది.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం..

2 లో

# జల్‌శక్తి మంత్రితో రేవంత్ భేటీ



2 లో

- కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ
- 148 మీటర్ల స్థానంలో 150 మీటర్ల ప్రతిపాదన
- ముంపు వెయ్యి హెక్టార్లలోపే ఉంటుందని వివరణ
- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అవకాశం
- విద్యుత్ వినియోగం, లిఫ్టింగ్ అవసరం తగ్గనున్నదన్న సీఎం
- సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎంపీలు

# లోన్‌దారులకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్



2 లో

- రెపో రేటును 5.25 శాతానికే పరిమితం చేసిన ఆర్‌బీఐ
- హోమ్, ఆటో, పర్సనల్ లోన్ల ఈఎంఐలకు ఊరట
- ఎంపీసీ ద్వైమాసిక సమీక్షలో కీలక నిర్ణయం
- న్యూట్రల్ విధానాన్ని కొనసాగిస్తున్న ఆర్‌బీఐ
- ద్రవ్యోల్బణం, వృద్ధిని దృష్టిలో ఉంచుకున్న నిర్ణయం
- భౌగోళిక ఉద్రిక్తతల మధ్య స్థిరత్వానికే ప్రాధాన్యం

# జంతర్ మంతర్ నిరసనల్లో టెర్రరిస్ట్‌లు

- ఐఎస్ఐ కుట్ర భగ్నం
- తొమ్మిది మంది అరెస్ట్
- జంతర్‌మంతర్ లక్ష్యంగా కుట్ర
- పెట్రోల్ బాంబుల స్వాధీనం
- నలుగురు మైనర్లు అదుపులో
- విదేశీ ఫండింగ్‌పై దర్యాప్తు



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** పంజాబ్ పోలీసులు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కుట్రను భగ్నం చేస్తూ ఓ భారీ ఉగ్ర నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఐఎస్ఐ ఆదేశాలతో దేశంలో ఉగ్ర దాడులకు ప్లాన్ చేస్తున్నారనే ఆరోపణలతో అమృత్‌సర్ పోలీసులు ఇద్దరు వేర్వేరు ముఠాలకు చెందిన తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు మైనర్లు ఉండటం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. ఈ అనుమానితుల నుంచి పెట్రోల్ బాంబులు (బోటిల్ బాంబులు), పిస్టళ్లు, సజీవ తులసి గుండ్లు (కార్ట్రిడ్జ్లు), లైటర్లు, ఇతర అనుమానాస్పద పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ నెట్‌వర్క్ మూలాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వరకు విస్తరించినట్లు విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టయిన వారిలో ఒకడు తన సహచరులతో కలిసి జంతర్ మంతర్ వద్దకు వెళ్లాడని, అక్కడ కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఉగ్ర దాడికి కుట్ర పన్నినట్లు తేలింది. వీరికి ఉత్తరప్రదేశ్ నివాసి ఒకరి ద్వారా ఆయుధాలు, పేలుడు పదార్థాలు సమకూర్చడానికి ఐఎస్ఐ హ్యాండ్లర్లు ప్రయత్నించినప్పటికీ, భద్రతా సంస్థల అప్రమత్తత వల్ల వారి ప్లాన్ విఫలమైంది. దాంతో వారు తిరిగి పంజాబ్ చేరుకున్నారు.

2 లో

# డిసెంబర్‌లో డీఎస్సీ పరీక్షలు

- ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అభ్యర్థులకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- జాబ్ క్యాలెండర్ ప్రకారమే డీఎస్సీ హామీ
- అక్టోబర్‌లో నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు
- డిసెంబర్‌లో పరీక్షల నిర్వహణకు చర్యలు
- 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ విజయవంతం
- ఉపాధ్యాయ నియామకాలపై ప్రభుత్వం కట్టుబాటు

2 లో

# మహేష్ వ్యాఖ్యలపై హరీష్ న్యాయపోరాటం

- మహేష్‌కు లీగల్ నోటీసులు
- హరీశ్ రావు చర్యలు
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి
- బహిరంగ క్షమాపణ డిమాండ్
- కోర్టు చర్యల వార్నింగ్
- క్షుద్రపూజల వ్యాఖ్యల వివాదం



2 లో

# జేపీఎస్‌సీ వివాదంపై సీఎం హామీ

- దీక్షను విరమించిన దేవేంద్ర నాథ్ మహతో
- సోనమ్ వాంగ్‌చుక్ సూచనతో నిర్ణయం
- పేపర్ లీక్, అక్రమాలపై విద్యార్థుల ఆందోళన కొనసాగింపు
- ప్రిలిమినరీ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్
- సీబీఐ, స్వతంత్ర కమిటీతో విచారణ కోరిన నిరసనకారులు
- దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని సీఎం హామీ
- జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీలో సంస్కరణలు చేపట్టాలని విజ్ఞప్తి

2 లో

# 3,000 కోట్ల కుంభకోణం

- మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్‌కు.. నేరుగా సోదాలు
- హైదరాబాద్, విశాఖలో ఐదు ప్రాంతాల్లో తనిఖీలు
- రూ.3,000 కోట్ల ఆర్థిక అక్రమాలపై దర్యాప్తు
- డిపాజిటర్ల నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు
- కీలక పత్రాలు, బ్యాంక్ ఖాతాలు, హార్డ్‌డిస్క్‌ల పరిశీలన
- బిహార్ ఈడీ బృందం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సోదాలు

2 లో

BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్



# డిసెంబర్‌లో డీఎస్సీ పరీక్షలు




**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభ్యర్థులకు ట్విట్టర్ వేదికగా బెస్ట్ విషెస్ తెలియజేశారు. అభ్యర్థులందరూ ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న టెట్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

జాబ్ క్యాలెండర్ ప్రకారమే డీఎస్సీ..

అయితే, ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకే తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తదుపరి డీఎస్సీకి సంబంధించి అక్టోబర్‌లో నోటిఫికేషన్ వెలువడనుండగా, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ వేగంగా చర్యలు చేపడుతోంది. కాగా, ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో కూడిన 'మెగా డీఎస్సీ' ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని నారా లోకేష్ ప్రస్తావించారు.

# హైడ్రాలో ఫోర్జరీ కలకలం

మొదటి పేజీ తరువాయి



స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ సహా ఉన్నతాధికారుల సంతకాలను ఓ ముఠాగా ఏర్పడి ఫోర్జరీ చేసినట్లుగా తేలింది. ఏకంగా 8 ప్రముఖ ప్రైవేటు కళాశాలలు ఈ ఫోర్జరీ సంతకాలు, నకిలీ ఎన్ఓసీల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించడం అధికారులను ఒక్కసారిగా షాకింగ్‌కు గురిచేసింది.


నకిలీ ఫైర్ ఎన్‌వోసీల సృష్టి

అయితే, 'హైడ్రా' నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే, కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీ సర్టిఫికెట్లను తయారు చేశారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. నకిలీ ఎన్ఓసీ పత్రాలనే ఇంటర్మీడియట్ విద్యారంగంలో అఫిలియేషన్ పొందేందుకు సదరు 8 ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ క్రమంలోనే ఎన్‌వోసీ పరిశీలన సమయంలో సదరు సర్టిఫికెట్లు పూర్తిగా ఫేక్ అని.. వాటిపై ఉన్న కమిషనర్ సంతకం ఫోర్జరీ చేయబడిందని 'హైడ్రా', ఇంటర్ బోర్డు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంపై 'హైడ్రా' యంత్రాంగం అలర్ట్ అయి కఠిన చర్యలకు పూనుకుంది. ఫోర్జరీకి పాల్పడిన మొత్తం 8 ప్రైవేటు కాలేజీల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైడ్రా అడిషనల్ డైరెక్టర్లే లేక్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు.

ఫోర్జరీకి పాల్పడిన కాలేజీల జాబితా ఇదే..

1. హైందవి జూనియర్ కాలేజ్, బర్కత్‌పుర.
2. రెసోనెన్స్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ నగర్.
3. ప్రియాం జూనియర్ కాలేజ్, మెహదీపట్నం.
4. మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, విద్యానగర్.
5. శ్రీ చైతన్య జూనియర్, చంద్రాయణగుట్ట.
6. న్యూ ఎరా జూనియర్ కాలేజ్, చిక్కడపల్లి.
7. షాహీన్ జూనియర్ కాలేజ్, శివరాంపల్లి.
8. వశిష్ట జూనియర్ కాలేజ్, తెల్లాపూర్.

# లోన్‌దారులకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** దేశంలో ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత రిజర్వ్ బ్యాంక్ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ద్రవ్య పరపతి విధాన కమిటీ ద్వైమాసిక సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ప్రామాణిక వడ్డీ రేటైన రెపో రేటును 5.25 శాతం వద్దే యథాతథంగా ఉంచాలని గవర్నర్ నేతృత్వంలోని ఎంపీసీ ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచకపోవడంతో హోమ్ లోన్లు, ఆటో లోన్లు, పర్సనల్ లోన్లు తీసుకున్న వారి నెలవారీ ఈఎంఐలు పెరిగే అవకాశం లేదు. భవిష్యత్ పరిస్థితులు, ధరల స్థిరత్వాన్ని బట్టి నిర్ణయం తీసుకునేలా ఆర్‌బీఐ తన విధాన వైఖరిని న్యూట్రల్ గానే పునరుద్ఘాటించింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.

# జేపీఎస్సీ వివాదంపై సీఎం హామీ




**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** ఝార్ఖండ్‌లో జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ నియామక పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలపై కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. ఈ క్రమంలో ఆగస్టు 2 నుంచి రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో తాజాగా దీక్ష విరమించారు.

అంతకుముందు పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఫోన్‌లో మాట్లాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దీక్షను విరమించాలని సూచించారు. ఆయన హామీతో మహతో ముందుగా నీరు, ఉప్పు స్వీకరించి ఆందోళన కొనసాగించగా, అనంతరం దీక్షను ముగించారు. వాంగ్‌చుక్ మద్దతుతో నిరసనకారుల్లో ఉత్సాహం పెరిగిందని, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనను మాత్రం విరమించేది లేదని మహతో స్పష్టం చేశారు.

జూలై 5న ప్రకటించిన 14వ జేపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఫలితాల్లో అక్రమాలు జరిగాయని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయడం, జేపీఎస్సీ, జేఎస్ఎస్సీలో సంస్కరణలు చేపట్టడం, నియామక అవకతవకలపై సీబీఐ లేదా రాష్ట్రానికి వెలుపలి హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో స్వతంత్ర విచారణ జరపాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, దర్యాప్తు పూర్తయ్యాక తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ హామీ ఇచ్చారు.

# 3,000 కోట్ల కుంభకోణం



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఊహించని షాకిచ్చింది. ఈ మేరకు బుధవారం తెల్లవారుజాము నుంచి ఆయన నివాసాలు, కార్యాలయాలపై ఈడీ టీమ్స్ మెరుపు దాడులకు దిగాయి. బిహార్ రాష్ట్రానికి చెందిన ఈడీ అధికారుల బృందం హైదరాబాద్, విశాఖపట్నంలోని ఐదు విభిన్న ప్రాంతాల్లో ఒకేసారి సోదాలు చేపట్టడం తీవ్ర కలకలం రేపింది. మళ్ల విజయప్రసాద్ వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఆర్థిక అవకతవకలు, డిపాజిట్ల సేకరణలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఈ దాడులు జరిగాయి. డిపాజిటర్ల నుంచి పెద్ద ఎత్తున నిధులు సేకరించి, నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు రూ.3,000 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. విజయ ప్రసాద్ నివాసాలతో పాటు కంపెనీ కార్యాలయాల్లోని కీలక పత్రాలు, బ్యాంక్ ఖాతాలు, హార్డ్‌డిస్క్‌లు, డిజిటల్ సాక్ష్యాలను అధికారులు ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# హింసాత్మక చర్యలొద్దు

మొదటి పేజీ తరువాయి

జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన నిరసనల సమయంలో చోటుచేసుకున్న రాళ్లదాడి, హింసాత్మక ఘటనలపై చర్యలు తీసుకోవాలని దాఖలైన పిటిషన్‌ను విచారిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా మార్చ్‌లు చేసే యువత పట్ల భద్రతా దళాలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వారిని రెచ్చగొట్టి హింస వైపు మళ్లకుండా చూడాలని సీజేఐ సూర్య కాంత్ స్పష్టం చేశారు.

వారి అభ్యర్థలను వినండి మొదలు..

అయితే, ఆందోళ చేస్తున్న యువత ఎందుకు ఆందోళన చేస్తున్నారు? వారు ఏమి చెబుతున్నారో వినడమే అత్యంత శక్తివంతమైన పరిష్కారామని సుప్రీం ధర్మాసనం కామెంట్ చేసింది. తాము చెబితే వినాలని, పరిస్థితులను ఎలా అదుపు చేయాలో న్యాయ పరిరక్షణ సంస్థలకు బాగా తెలుసని, వారి విచక్షణకే ఈ వ్యవహారాన్ని వదిలేస్తున్నామని కోర్టు కామెంట్ చేసింది. అదేవిధంగా రాజధాని ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో విద్యార్థుల నిరసనల హింసపై పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో అన్ని అంశాన్ని కలిపి విచారిస్తామని, కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# మహేష్ వ్యాఖ్యలపై హరీష్ న్యాయపోరాటం



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లీగల్ నోటీసులు పంపారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడకుండా అడ్డుకునేందుకే హరీశ్ రావు పలు ఆలయాలను సందర్శించి క్షుద్రపూజలు, చేతబడులు చేశారంటూ ఇటీవల మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన సంచలన వ్యాఖ్యలపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించారు. మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమైనవి, నిరాధారమైనవి మరియు సమాజంలో తనకున్న వ్యక్తిగత ప్రతిష్ఠను, రాజకీయ పరువును తీవ్రంగా భంగపరిచేలా ఉన్నాయని హరీశ్ రావు తరఫు న్యాయవాది పంపిన లీగల్ నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రత్యర్థులపై రాజకీయ ప్రయోజనాల కోసం, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఇటువంటి దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేశారని, తనపై చేసిన తప్పుడు ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ నోటీసుల ద్వారా డిమాండ్ చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో ప్రజాస్వామ్యబద్ధమైన చర్చల స్థాయిని పూర్తిగా దిగజార్చేలా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు ఉన్నాయని లీగల్ నోటీసుల్లో విమర్శించారు. ఒక ప్రజాప్రతినిధిగా, నిత్యం దైవచింతనతో ఆలయాలను సందర్శించడాన్ని వక్రీకరించి, దానికి క్షుద్రపూజల రంగు పులిమి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇదే తరహాలో తనపై అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు చేసినందుకు గానూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డిలకు కూడా లీగల్ నోటీసులు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా నోటీసుల్లో ప్రస్తావించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే అయినప్పటికీ, ఒక నాయకుడి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా అసత్య ఆరోపణలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అందువల్ల మహేష్ కుమార్ గౌడ్ తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుంటూ స్పష్టమైన ప్రకటన విడుదల చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సివిల్ మరియు క్రిమినల్ పరువు నష్టం చట్టాల కింద తదుపరి కోర్టు చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# జంతర్ మంతర్ నిరసనల్లో టెర్రరిస్ట్‌లు


మొదటి పేజీ తరువాయి

ఈ రెండు ముఠాల్లో మొదటి దానికి సంబంధించి రాజస్థాన్‌కి చెందిన సుఖ్‌మన్ సింగ్‌తో పాటు ముగ్గురు మైనర్లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నాలుగు బాటిల్ బాంబులు, రెండు పిస్టళ్లు, తొమ్మిది కార్ట్రిడ్జ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐఎస్ఐ హ్యాండ్లర్లతో నిరంతరం సంబంధంలో ఉన్న సుఖ్‌మన్, పంజాబ్‌లోని పోలీస్ భవనాలు, పోలీసుల కదలికలపై నిఘా ఉంచేందుకు రెక్కీ నిర్వహించినట్లు ఒప్పుకున్నాడు. ఇక రెండో ముఠా రైల్వే ట్రాక్‌ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆ దృశ్యాలను పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లకు పంపుతున్నట్లు గుర్తించారు. జోడా ఫాటక్ సమీపంలో రైల్వే ట్రాక్ స్తంభానికి కెమెరా అమర్చిన ఘటనలో మోహకంపూరాకు చెందిన వంశీ కుమార్‌తో పాటు ఓ మైనర్‌ను అరెస్ట్ చేసి పిస్టల్, కెమెరాలు, దొంగిలించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సున్నితమైన మిలిటరీ ప్రాంతాల సమాచారాన్ని విదేశాలకు చేరవేస్తున్నారనే కోణంలో జీఆర్పీ కూడా వీరిని విచారిస్తోంది.

ఈ కుట్ర వెనుక ఉన్న మిగతా లింకులను దర్యాప్తు చేస్తూ పోలీసులు అనమోల్ సింగ్ అనే వ్యక్తితో పాటు, ఆయుధాల చట్టం కింద ఇదివరకే జైలులో ఉన్న సుఖ్‌దేవ్ సింగ్, హర్మాన్ సింగ్‌లను కూడా ప్రొడక్షన్ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 19 ఏళ్ల వంశీ కుమార్, 24 ఏళ్ల హర్మాన్ సింగ్ (టీ షాప్ వర్కర్), 30 ఏళ్ల సుఖ్‌దేవ్ సింగ్ (డ్రైవర్), 20 ఏళ్ల అన్మోల్ సింగ్, 19 ఏళ్ల సుఖ్‌మన్ సింగ్ (ట్రాక్టర్ డ్రైవర్)లతో పాటు నలుగురు మైనర్లు ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడి, చదువు మధ్యలోనే ఆపేసిన ఈ మైనర్లకు చిన్న చిన్న ఆశలు చూపి, పెట్రోల్ బాంబులు తయారు చేయడం నేర్పించి దేశవ్యతిరేక కార్యకలాపాల్లోకి దించినట్లు అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ గుర్ ప్రీత్ సింగ్ భుల్లార్ వెల్లడించారు. విదేశీ ఫండింగ్, స్థానిక సహకారం, ఆయుధాల సరఫరా వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకోవడానికి దర్యాప్తు తీవ్రతరం చేశారు.



# కస్తూర్బా గాంధీ టీచర్లపై సస్పెన్షన్ వేటు!



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** పిల్లలకు ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయులు దారితప్పారు. ఏకంగా విద్యార్థినులతోనే వ్యక్తిగత పనులు, మసాజ్‌లు చేయించుకుని అడ్డంగా బుక్కయ్యారు. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం, నంబులపూలకుంట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పాఠశాలలో పనిచేస్తున్న హిందీ టీచర్ రూపా రాణి.. ఇద్దరు విద్యార్థినులతో తన తలకు కొబ్బరి నూనె రాయించుకుని మసాజ్ చేయించుకున్నారు. ఈ తతంగాన్ని అక్కడే ఉన్న కొందరు రహస్యంగా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి కాస్తా రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపాయి.

తల్లిదండ్రుల ఆగ్రహం.. అధికారుల చర్యలు

ఈ ఫోటోలు వైరల్ కావడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా బుద్ధులు నేర్పాల్సిన గురువులు పిల్లలతో ఇలాంటి పనులు చేయించుకోవడంపై మండిపడ్డారు. ఘటనపై వెంటనే స్పందించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు.. ప్రాథమిక విచారణకు ఆదేశించారు. వాస్తవాలను నిర్ధారించుకున్న అనంతరం బాధ్యులైన హిందీ టీచర్ రూపారాణితో పాటు, ప్రిన్సిపల్ రెహనాను విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ వేటు వేశారు.

# జల్‌శక్తి మంత్రితో రేవంత్ భేటీ



**న్యూస్ డెస్క్, 05 ఆగష్టు (బిఎన్ఎస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ఎత్తు విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీఎం, సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు.

150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం..

అయితే, గతంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ని 148 మీటర్ల ఎత్తున నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని సీఎం రేవంత్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే, తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా దీనిని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించేలా మహారాష్ట్రను ఒప్పించాలని ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తును 150 మీటర్లకు పెంచినా కూడా ముంపు ప్రాంతం 1,000 హెక్టార్ల లోపే ఉంటుందని సీఆర్ పాటిల్‌కు సీఎం స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మిస్తే విద్యుత్ వినియోగం, లిఫ్ట్ చేయాల్సిన అవసరం లేకుండా కేవలం గ్రావిటీతోనే నిరాటంకంగా నీటిని తరలించే అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్‌కు వివరించారు.

# ఏపీ ఎజెండా.. తెలంగాణ ఆందోళన

మొదటి పేజీ తరువాయి

'గురుదక్షిణ' చెల్లించేందుకేనా ఈ మౌనం?:

తెలంగాణ ప్రాజెక్టును వ్యతిరేకించలేదని అంటూనే తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారని చంద్రబాబు మాటలు నిజమా లేక లేఖలు నిజమా అని హరీశ్ రావు ప్రశ్నించారు. చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన లేదని, పక్క రాష్ట్రం కుట్రలు పన్నుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. గురుదక్షిణ చెల్లించడం కోసమే మౌనంగా ఉన్నారా అని నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాలు సమాధి కట్టేవిధంగా ఏపీ కుట్రలు చేస్తోందని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ గొంతుకోయాలని చూస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ స్పందించాలి:

గోదావరిపై కేసీఆర్ ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తేస్తే వాటిని రద్దు చేయాలని ఏపీ డిమాండ్ చేస్తోందని, భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారి తెలంగాణకు ఇచ్చిన ఏడు ప్రాజెక్టుల అనుమతులపై రివ్యూ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే వాటిని జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చిందన్నారు. అంటే కుక్క తోకను ఆడిస్తోందా లేక తోక కుక్కను ఆడిస్తోందా? కేంద్ర ప్రభుత్వం పెద్దదా లేక జీఆర్ఎంబీ పెద్దదా అని నిలదీశారు. అజెండా సెట్ చేసే ధైర్యం ఏపీకీ, జీఆర్ఎంబీకి ఎక్కడిది అన్నారు. దీనిపై బీజేపీ ఆలోచించాలన్నారు. చంద్రబాబుకు భయపడి బీజేపీ స్పందించకుంటే బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు.

రద్దు అంటే రాష్ట్రానికి అన్యాయమే:

కాళేశ్వరం అనుమతులు రద్దు అంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమేనని, సీతారామ అడ్డుకోవడమంటే ఖమ్మం జిల్లాకు అన్యాయం చేయడమేనన్నారు. తెలంగాణలో తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని చెప్పడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని, గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదని విమర్శించారు.

# ఏదేమైనా బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తా: షేక్ హసీనా



బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లాలని నిశ్చయించుకున్నానని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని పునరుద్ధరించడం కోసం ప్రయత్నిస్తానని, ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటానని అన్నారు. రెండేళ్లుగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమె తొలిసారిగా వర్చువల్‌గా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం అక్కడ జరిగినది శాంతియుత ఉద్యమం కాదని, కొందరు దానిని హింసాత్మకంగా మార్చారని ఆరోపించారు. "నేను తిరిగి వెళ్లడం అధికారం కోసం కాదు. బంగ్లా అభివృద్ధి, శ్రేయస్సు కోసమే. నన్ను వాళ్లు జైల్లో పెట్టొచ్చు లేదా చంపొచ్చు. నేను నా ప్రజలతో కలిసి ఉండటం కోసం స్వదేశానికి వెళ్తా. ప్రస్తుతం అక్కడ దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్లు, కార్యాలయాలు, విద్యాసంస్థలు.. ఇలా అంతటా భయమే కనిపిస్తోంది. మేం నిర్మించిన బంగ్లాదేశ్ ఇది కాదు. ప్రజాస్వామ్యం, న్యాయం కోసం అక్కడి ప్రజలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా" అని షేక్ హసీనా పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతలు లేవని, విఫలమైన దేశమని హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జాయ్ ఆరోపించారు. బంగ్లా మరో పాకిస్థాన్‌గా మారిపోవడం భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే విషయమన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖ విప్లవాత్మక నిర్ణయం

## : ఏఐ పరిజ్ఞానంతో 'నెక్ట్స్-జనరేషన్ డయల్ 112' అత్యవసర సేవల ప్రారంభం



రాష్ట్ర పౌరులకు అత్యవసర సమయాల్లో వేగవంతమైన, స్మార్ట్ సేవలను అందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ 'నెక్స్ట్-జనరేషన్ TG-ERSS డయల్ 112' వేదికను అందుబాటులోకి తెచ్చింది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (TGiCCC)లో జరిగిన కార్యక్రమంలో డిజిపి సి.వి. ఆనంద్ ఈ ఆధునిక వ్యవస్థను ప్రారంభించారు. "ఒకే దేశం – ఒకే అత్యవసర నంబర్" భావనతో రూపొందిన ఈ నూతన వ్యవస్థ ద్వారా పాత 'డయల్ 100' సేవలను TGiCCC సొంత మౌలిక వసతుల్లోకి విలీనం చేశారు. ఇకపై పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా–శిశు సంక్షేమం మరియు విపత్తు నిర్వహణ సేవలు అన్నీ '112' అనే ఒకే ఉమ్మడి జాతీయ అత్యవసర నంబర్ ద్వారా పౌరులకు లభించనున్నాయి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో పనిచేసే ఈ నూతన వేదిక వల్ల కాల్ ప్రాసెసింగ్ సమయం 30 శాతం మేర తగ్గింది. కాల్ ప్రాసెసింగ్ సమయం 190 సెకన్ల నుండి 133 సెకన్లకు తగ్గడంతో ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో కేవలం 6 నిమిషాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 15 నిమిషాల్లో రెస్పాన్స్ టీమ్‌లు బాధితుల వద్దకు చేరుకుంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సగటు రెస్పాన్స్ సమయం 10 నిమిషాల 30 సెకన్లుగా నమోదవుతుండగా, ఇది 18 నిమిషాల జాతీయ సగటు కంటే మెరుగైన ప్రతిభగా నిలిచింది. గూగుల్ మ్యాప్స్ మరియు లొకేషన్ ఆధారిత సేవల ద్వారా దాదాపు 94 శాతం కాలర్ల లొకేషన్‌ను వ్యవస్థ ఖచ్చితంగా గుర్తిస్తోంది.

ఈ సందర్భంగా డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, అత్యవసర సమయాల్లో బాధితులకు డయల్ 112 మొదటి రక్షణ కవచంగా పనిచేస్తుందని, వేగవంతమైన వృత్తిపరమైన సేవల ద్వారానే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ నూతన వ్యవస్థలో ఏఐ ఆధారిత కాల్ ఫిల్టరింగ్, వాయిస్-టు-టెక్స్ట్ కన్వర్షన్, సింగిల్-విండో ఇంటర్‌ఫేస్ వంటి 236 అత్యంత తెలివైన ఫీచర్లను చేర్చారు. రాబోయే రోజుల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మరియు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల పరిధిలో డ్రోన్లను మొదటి రెస్పాండర్లుగా ఉపయోగించనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ డయల్ 112 కంట్రోల్ సెంటర్ 24ఇ7 ప్రాతిపదికన 164 మంది శిక్షణ పొందిన సిబ్బంది, 900 SIP ఛానళ్లతో నిరంతరం పనిచేస్తోంది. రోజువారీగా 18,000 అత్యవసర కాల్స్‌ను స్వీకరిస్తూ సగటున 7,500 సంఘటనలకు ఫీల్డ్ బృందాలను పంపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 పోలీసు యూనిట్ల పరిధిలోని 1,860 పెట్రోలింగ్ వాహనాలను ఈ వ్యవస్థకు డిజిటల్‌గా అనుసంధానించడం వల్ల, ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న వాహనం ఆటోమేటిక్‌గా సంఘటనా స్థలానికి చేరుకుంటుంది. ప్రజలందరూ '112' నంబర్‌ను గుర్తుంచుకోవాలని మరియు దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిఖా గోయల్, వి.వి. శ్రీనివాసరావు, వి.సి. సజ్జనార్, వి.బి. కమలాసన్ రెడ్డి, ఎమ్. రమేష్, బి. సుమతి, విక్రమ్ సింగ్ మాన్, చారూ సిన్హా తదితర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లింపుకై భూములను పరిశీలించిన తెలుగుగంగ అధికారులు

నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):–బుధవారం రాపూరు మండలం పాత గుండవోలు సచివాలయం ప్రాంగణంలో భూ నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి భూముల పరిశీలన, విచారణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ గ్రామ సభలో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన దాదాపు 48 మంది రైతులకు చెందిన 104.55 సెంట్ల భూమి నష్టపరిహారం సమస్యను పరిష్కరించే దిశగా ఈ విచారణ చేపట్టారు. అందులో భాగంగా మొదటి విడతగా 30 మంది రైతులకు సంబంధించిన 38.77 ఎకరాల భూమికి సరైన ఆధారాలతో పరిహారం అందేలా అధికారుల బృందం పరిశీలన జరిపింది. సర్వే నెంబర్ 323–సి, 435/ఏ 1 పరిధిలోని భూముల వివరాలను తనిఖీ చేశారు. రైతులు అందజేసే ప్రతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలోని అధికారిక రికార్డులతో సరిచూస్తామని, పూర్తిస్థాయి ఎంక్వైరీ పూర్తయిన తర్వాతే పరిహారంపై తుది నిర్ణయం తీసుకుంటామని ఎస్డీసి తెలిపారు. విచారణకు నకిలీ లేదా దొంగ కాగితాలు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్డీసి హెచ్చరించారు. రైతుల నుంచి అర్జీలను స్వీకరించిన అధికారులు, రాబోయే రోజుల్లో మరొకసారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి సమగ్ర విచారణ జరుపుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాపూరు తహసీల్దార్ లక్ష్మీ నరసింహం, ఎస్డీసి కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ, రాపూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్



రవితేజ, గుండవోలు వీఆర్ఓ సుబ్బయ్య, తదితర స్థానిక రెవెన్యూ సిబ్బంది, బాధితులైన రైతులు పాల్గొన్నారు.

# మందుల ముసుగులో మత్తు దందా

## : మాదాపూర్‌లో భారీగా ట్రామడాల్ మాత్రలు స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

మాదాపూర్ (ఆగస్టు 5): వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే 'ట్రామడాల్' సైకోట్రోపిక్ మందులను అక్రమంగా విక్రయిస్తున్న ముఠా గుట్టును మాదాపూర్ పోలీసులు రట్టు చేశారు. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం అయ్యప్ప సొసైటీ, సాయినగర్‌లోని 'ఫైమ్ ఫార్మసీ'పై మెరుపు దాడి నిర్వహించారు. మందుల వ్యాపారం ముసుగులో జరుగుతున్న ఈ మత్తు దందాను ఛేదించి, భారీ స్థాయిలో నిషేధిత మాత్రలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ అక్రమ విక్రయాల కేసుకు సంబంధించి ఫైమ్ ఫార్మసీ యజమాని, ఫార్మసిస్ట్ తోర్రి వెంకటేశం (32)తో పాటు డెలివరీ బాయ్ బర్లకాడి శ్రీకాంత్ (32)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల సమయంలో ఫార్మసీ నుంచి 821 స్ట్రిప్స్‌లో ఉన్న మొత్తం 6,568 మాత్రలను (ాఎవవజశీఅ ాజుఞుం ాశ్రీబం) జప్తు చేశారు. స్వాధీనం చేసుకున్న మాత్రల్లో సుమారు 328.4 గ్రాముల అత్యంత ప్రమాదకరమైన ట్రామడాల్ హైడ్రోక్లోరైడ్ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు.

పోలీసుల ప్రాథమిక విచారణలో ప్రధాన నిందితుడు వెంకటేశం ఈ మందులను నారాయణఖేడ్‌కు చెందిన రాథోడ్ ప్రకాశ్ అనే వ్యక్తి ద్వారా అక్రమంగా సమకూర్చుకున్నట్లు తేలింది. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్, ఎలాంటి బిల్లులు లేదా రికార్డులు లేకుండా నేరుగా ఫార్మసీ నుంచి, అలాగే డెలివరీ బాయ్ ద్వారా వినియోగదారులకు చేరవేస్తూ కేవలం నగదు రూపంలోనే చెల్లింపులు తీసుకుంటున్నట్లు వెల్లడైంది. ఈ సరఫరా గొలుసులో కీలక పాత్ర పోషించిన రాథోడ్ ప్రకాశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

గత కొన్ని నెలలుగా వీరు సుమారు 100 నుండి 150 మంది దాకా కస్టమర్లకు ఈ మత్తు మాత్రలను విక్రయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మందులను కొనుగోలు చేసిన వారిని గుర్తించడంతో పాటు నిందితుల డిజిటల్, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. అర్హులైన వైద్యుల చెల్లుబాటు అయ్యే





ప్రిస్క్రిప్షన్ లేకుండా సైకోట్రోపిక్ మందులను విక్రయించడం తీవ్రమైన నేరమని హెచ్చరించిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేసి, అరెస్టయిన వారిని న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు వెల్లడించారు.

# సైబర్ మోసాలపై సైబరాబాద్ పోలీసుల సమరభేరి

## : 'సురక్షా కా తిరంగా' అవగాహన సదస్సు ప్రారంభం





గచ్చిబౌలి (ఆగస్టు 5): డిజిటల్ ప్రపంచంలో ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజల్లో అవగాహనే అత్యంత బలమైన ఆయుధమని సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) మార్గదర్శకత్వంలో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC) సహకారంతో సైబరాబాద్ పోలీసులు చేపట్టిన 'సురక్షా కా తిరంగా -- టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' పేరిట నెల రోజుల సైబర్ భద్రత అవగాహన కార్యక్రమాన్ని బుధవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్న నేరాల్లో దాదాపు 60 శాతం పెట్టుబడి, ట్రేడింగ్ మోసాలే ఉంటున్నాయని సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో అసాధారణ లాభాలు ఇస్తామంటూ వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మవద్దని, ఏదైనా లింక్‌ను క్లిక్ చేసే ముందు తీవ్రంగా ఆలోచించాలని ఆయన హెచ్చరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నటి అంజలి విద్యార్థులతో ముచ్చటిస్తూ డిజిటల్ యుగంలో ప్రతీ ఒక్కరూ 'Think Before You Click' అనే సూత్రాన్ని తప్పక పాటించాలని కోరారు. సమాజంలో సైబర్ భద్రతపై విప్లవాత్మక మార్పు తీసుకురావడానికి విద్యార్థులే సైబర్ అంబాసిడర్లుగా మారాలని, తమ కుటుంబ సభ్యులకు కూడా దీనిపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. పొరపాటున ఆన్‌లైన్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే '1930' హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 'సురక్షా కా తిరంగా' పోస్టర్లతో పాటు ప్రత్యేక సైబర్ భద్రత అవగాహన వీడియోను అధికారులు ఆవిష్కరించారు.

సైబర్ క్రైమ్స్ డీసీపీ కె. పుష్ప మాట్లాడుతూ నేరగాళ్లు ప్రజల భయం (Fear), అవగాహన లేమి (Ignorance), అత్యాశ (Greed), తొందరపాటు (Hurry), నమ్మకాన్ని (Trust) ఆసరాగా చేసుకుని 'F.I.G.H.T.' అనే విధానంతో బురిడీ కొట్టిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా సెలబ్రిటీల నకిలీ ఏఐ వీడియోలు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో తప్పుడు గణాంకాలు చూపిస్తూ పెట్టుబడుల పేరుతో డబ్బులు కాజేస్తున్నారని స్పష్టం చేశారు. మోసపోయిన తక్షణమే సంబంధిత లావాదేవీలు, స్క్రీన్‌షాట్లు, సందేశాల వివరాలను ఆధారాలుగా భద్రపరుచుకోవాలని తెలిపారు. బ్యాంకింగ్ ప్రతినిధులు కూడా సురక్షిత డిజిటల్ లావాదేవీలపై స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, సీవీవీ, పిన్ నంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.

నెల రోజుల పాటు నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ పరిధిలోని వివిధ విద్యాసంస్థల్లో వారం వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్ది సమాజంలో సైబర్ నేరాల నియంత్రణకు గట్టి పునాది వేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దాదాపు 800 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు మరియు ఎస్సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ అంత్యోదయ యోజన ద్వారా

# మహిళా వ్యాపారులకు శిక్షణ





నల్లగండ (బిఎన్ఎస్): గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న చిన్న తరహా వ్యాపారాలను అభివృద్ధి చేయడాని దీన్ దయాళ్ అంత్యోదయ యోజన -- నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్) కింద ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ అమలు చేస్తుందని నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి వైశాఖ రెడ్డి అన్నారు... నల్లగొండలోని TTDC జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లాలోని DPMలు, APM తదితర సిబ్బందితో తెలంగాణ SERP ఇంక్యుబేటర్ పథకంపై జిల్లా స్థాయి ఓరియెంటెషన్ అండ్ ప్లానింగ్ వర్క్ షాప్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత సెమి స్కిల్డ్ మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి వారికి వృత్తి నైపుణ్యం పైన శిక్షణను ఇచ్చి వారు చేపట్టిన వ్యాపారాలు నష్టపోకుండా మార్కెట్లో నిలదొక్కుకునేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు... వ్యాపార నిర్వహణ, లాభాలను పెంచుకునే పద్ధతులు, కొత్త వ్యాపార అవకాశాలు, మార్కెటింగ్, వర్కింగ్ క్యాపిటల్, బ్యాంకు రుణాల సదుపాయం వంటి అంశాలపై నిపుణుల ద్వారా శిక్షణ అందజేస్తారని పేర్కొన్నారు.. రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమం కింద ఎంపికయ్యే 300 వ్యాపారాలకు చాలెంజ్ ఫండ్ మరియు గ్రాంట్ కూడా అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# నషాముక్త భారత్



నల్లగొండ (బిఎన్ఎస్): క్రమశిక్షణతో కూడిన అలవాట్లు యువతకు మంచి భవిష్యత్తును, విజయాన్ని అందిస్తాయనీ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మాదకద్రవ్యాల మత్తుతో జీవితం చిత్తు అవుతుందనీ, అందుకే మంచిచెడులను గ్రహించి చెడుకు దూరంగా ఉండాలనీ హితవు పలికారు.. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పోలీసు, సూర్యాపేట బ్రహ్మకుమారిస్ వారి సంయుక్త అధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీనందు జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నషా ముక్త్ భారత్ అభియాన్ అనే నినాదంతో మాదకద్రవ్యాల, గంజాయి ని సమాజం నుండి వెలివేయడానికి పిలుపునిచ్చారని అన్నారు.. క్రమశిక్షణ తో కూడిన అలవాట్లకు మంచి విజయాలను అందిస్తాయనీ చెప్తూ పేదరికం నుండి కష్టపడి చదివి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతి గా దేశానికి సేవలు అందించిన అబ్దుల్ కలాం విజయం గురించి వివరించారు. డ్రగ్స్ వల్ల విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును కోల్పోకుండా తమకు అనుకూలంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.. .డ్రగ్స్ గురించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు..

## కలువాయి బస్టాండ్ లో నెమలి ప్రత్యక్షం



నెల్లూరు జిల్లా కలువాయి (బిఎన్ఎస్):– అడవుల్లోనూ.. జలాశయాల ఎగువ భాగం కనుమల్లోనూ.. అరుదుగా కనిపించే నెమలి పురవీధుల్లో పురివిప్పి నాట్యం ఆడుతూ... ప్రత్యక్షమైంది.నిత్యం రద్దీగా ఉండే కలువాయి పట్టణంలోని బస్టాండ్ పరిధిలో, తన సోయగాలతో జనాల్ని మంత్రముగ్ధుల్ని చేసింది.. ఇది చూసిన జనం ఒక్కసారిగా నిశ్చేష్టులయ్యారు...

ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలిచే నెమలి కనుల ముందు ప్రత్యక్షం కావడంతో, ఆనందంతో తిలకించారు... జనాల మధ్య నెమలి కనిపించడంతో అందరూ ఆనంద పరవశులయ్యారు.. ఈ అరుదైన దృశ్యం నెల్లూరు జిల్లా, కలువాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద చోటు చేసుకుంది... ఎక్కడి నుంచి వచ్చిందో.. ఎలా వచ్చిందో తెలియదు గానీ, నెమలి జనావాసాల మధ్యకు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు... కొందరు యువకులు ఆ నెమలిని సురక్షితంగా పట్టుకొని, పోలీసుల సమక్షంలో, అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.. బస్టాండ్ లో కనిపించిన నెమలిని చూసేందుకు జనం ఎగబడడమే కాదు.. ఈ అందమైన దృశ్యాన్ని తమ ఫోన్లలో తీసి భద్రపరుచుకున్నారు.

## ఐకియా జంక్షన్, ఐటీసీ ఫ్రీ లెఫ్ట్ వద్ద రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణను పరిశీలించిన జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్



సైబరాబాద్ (ఆగస్టు 5): నగరంలో పాదచారుల భద్రతతో పాటు ట్రాఫిక్ ప్రవాహాన్ని సులభతరం చేసేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఐకియా జంక్షన్ వద్ద పాదచారుల కదలికలు, రవాణా నిర్వహణ చర్యలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. మెట్రో స్టేషన్ మరియు ఇతర ప్రజారవాణా వ్యవస్థల ద్వారా వచ్చే అనేకమంది ప్రయాణికులు కేటాయించిన కాలినడక దారులను ఉపయోగించకుండా, రహదారిపై నిర్ణీత ప్రదేశాలు కాని చోట్ల రోడ్డు దాటుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన గమనించారు. పాదచారుల ప్రాణభద్రత అత్యంత కీలకమని స్పష్టం చేసిన జాయింట్ సీపీ, ప్రజలు తప్పనిసరిగా జెబ్రా క్రాసింగ్స్ వద్ద మాత్రమే రోడ్డు దాటేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారి క్రమశిక్షణను పెంచడానికి, అందరికీ సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన చోట కఠినమైన నిబంధనలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు అమలు చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ఐటీసీ ఫ్రీ లెఫ్ట్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, వాహనాల రాకపోకలను మరియు ప్రస్తుత రోడ్డు మౌలిక సదుపాయాల సమర్థతను అంచనా వేశారు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు మరియు ట్రాఫిక్ నిర్వహణ మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరిశీలన సమయంలో రహదారిపై అనధికారికంగా పార్క్ చేసిన క్యాబ్‌ల వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతుండటాన్ని సీపీ గుర్తించారు. ఆక్రమణగా నిలిపిన వాహనాలను తక్షణమే తొలగించాలని ఆదేశించడంతో పాటు, రహదారులపై ఆటంకాలు లేకుండా చేసేందుకు అక్రమ పార్కింగ్‌పై ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లు నిర్వహించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఆదేశించారు. ట్రాఫిక్ ఇంజినీరింగ్, నిబంధనల అమలు, ప్రజా అవగాహన కలసికట్టుగా పనిచేసినప్పుడే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.




# 'మకుటం' రిలీజ్‌కు రెడీ




వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం తన కెరీర్‌లో 35వ సినిమాగా రాబోతున్న 'మకుటం' చిత్రంతో బిజీగా ఉన్నాడు. తమిళంలో 'మగుడం' అనే టైటిల్‌తో రూపొందుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇందులో విశాల్ ఏకంగా మూడు విభిన్న క్యారెక్టర్స్‌లో కనిపించబోతుండగా.. సినిమా రిలీజ్ కోసం ఎంతో ఈగర్‌గా ఎదురు చూస్తున్నారు అభిమానులు. ఇక భారీ అంచనాల మధ్య 'మకుటం' చిత్రం ఆగస్టు 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా.. తాజాగా ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ను షేర్ చేస్తూ 'మకుటం థియేట్రికల్ ట్రైలర్ ఆగస్టు 7న మీ ముందుకు రాబోతున్నది.. సిద్ధంగా ఉండండి' అంటూ తెలిపారు. కాగా.. ఈ ప్రాజెక్ట్‌ను స్టార్ గ్రాఫ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో దుషారా విజయన్, అంజలి హీరోయిన్లుగా నటిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# 'ఎపిక్' రిలీజ్ డేట్ ఫిక్స్

'బేబీ' సినిమాతో యూత్ ,సినీ ప్రియుల మనసు దోచుకున్న హిట్ జోడీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మళ్లీ కలిసి నటిస్తున్న సరికొత్త చిత్రం 'ఎపిక్' . ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో మొదటి నుంచీ విశేషమైన ఆసక్తి నెలకొంది. ఆదిత్య హాసన్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజీమ్ మోహమ్మద్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ పనులన్నీ విజయవంతంగా పూర్తయ్యాయి. ఈక్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ సోషల్ మీడియావిడుదల తేదీని వెల్లడించారు. "అత్యంత అందమైన ప్రయాణాలు ఎప్పుడూ అత్యంత సాధారణమైన క్షణాలతోనే మొదలవుతాయి. 'ఎపిక్ -ఫస్ట్ సెమిస్టర్' సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది" అని రాసుకొచ్చారు.. 'బేబీ' లాంటి క్లాసిక్ సెన్సేషనల్ హిట్ తర్వాత మళ్లీ ఈ కాంబో థియేటర్లలోకి రాబోతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది.

# నాగ్‌కు దేవి స్పెషల్ ట్రీట్




టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం రా కార్తీక్ దర్శకత్వంలో 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. నాగార్జున కెరీర్‌లో ఇది 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఆ అప్డేట్ మినహాయిస్తే సినిమా గురించి ఎలాంటి అధికారిక సమాచారం వెల్లడించలేదు. దీంతో ఈ సినిమా అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

వారి కోసం మేకర్స్ ప్రత్యేక ట్రీట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. తాజా వార్తల ప్రకారం, నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 29న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు గ్లింప్స్ వీడియోను కూడా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేవిశ్రీ ప్రసాద్ ఈ గ్లింప్స్‌కు సంగీతం అందించే పనిలో బిజీగా ఉన్నట్లు సమాచారం. గతంలో నాగార్జునకు ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్‌లు అందించిన డీఎస్పీ, ఈ చిత్రానికి కూడా అదే స్థాయిలో సంగీతం అందిస్తారని అభిమానులు విశ్వసిస్తున్నారు. ఈ అప్డేట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

# 'కరికాల'తో సందీప్ సందడి

'శంబాల' సినిమాతో హ్యాట్రిక్ హిట్ అందుకున్న డైరెక్టర్ యుగంధర్ ముని ఇప్పుడు యంగ్ హీరో సందీప్ కిషన్‌తో చేతులు కలిపాడు. 'సందీప్ 33'గా తెరకెక్కుతోన్న ఈ భారీ ఫాంటసీ అడ్వెంచర్ మూవీకి 'కరికాల' అనే పవర్ ఫుల్ టైటిల్ ఫిక్స్ చేయగా.. తాజాగా సందీప్ కిషన్ ఫస్ట్ లుక్‌తో పాటు విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. విడుదల చేసిన పోస్టర్‌లో సందీప్ కిషన్ గుర్రంపై వేటాడుతున్న సింహంలా కనిపిస్తూ.. సినిమాపై క్యూరియాసిటీని పెంచేస్తున్నాడు. ఇక ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందబోతున్నట్లు తెలుపుతూ.. చాప్టర్ 1- 02 జూలై 2027, చాప్టర్ 2- 28 అక్టోబర్ 2027 న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. కాగా.. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సోషియో ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీని శంబాలాని మించి రూపొందించే ప్లాన్‌లో ఉన్నారు దర్శక నిర్మాతలు. ఈ మేరకు ప్రొడక్షన్ డిజైన్, విజువల్ ఎఫెక్ట్స్, కథనం విషయంలో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు ఇప్పుడు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే అర్థం అవుతుంది. అంతేకాకుండా.. ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.







# సెప్టెంబర్‌లో సర్‌ప్రైజ్!

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. అలాగే.. ఆయన ఓకే చేసిన ఓజీ-2 కోసం కూడా టైమ్ కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే ఇటీవల ఆయన మరో భుజానికి కూడా శస్త్రచికిత్స చేయించుకోనున్నట్లు సమాచారం. పూర్తిగా కోలుకోవడానికి పవన్ కల్యాణ్‌కు దాదాపు 6-7 నెలలు పడుతుందని తెలుస్తుండగా.. ఆ టైమ్ వరకు సినిమాలకు దూరంగా ఉండే అవకాశముందని తెలుస్తోంది. దీంతో అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఓజీ 2 మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. రికవరీ, రాజకీయ బాధ్యతలు, దర్శకుడి ఇతర కమిట్‌మెంట్స్ కారణంగా షూటింగ్ 2027 చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. దీంతో ఆయన ఆరోగ్యమే అత్యంత ముఖ్యంగా భావిస్తున్న అభిమానులు పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆశిస్తున్నారు. ఇలాంటి సమయంలో తమన్ చేసిన కామెంట్స్‌తో ఫ్యాన్స్‌లో మరోసారి ఆశలు నెలకొన్నాయి. ఈ మేరకు వరుణ్ తేజ్ నటించిన 'కొరియన్ కనకరాజు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న తమన్‌ను అభిమానులు 'ఓజీ 2' గురించి ప్రశ్నించగా.. "సెప్టెంబర్ వరకు వేచి ఉండండి" అంటూ హామీ ఇచ్చారు. అయితే.. ఇప్పటికే పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఓజీ -2 నుంచి ఏదో ఒక స్పెషల్ అప్డేట్ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో తమన్ చేసిన ఈ కామెంట్స్‌తో సెప్టెంబర్‌లో గ్లింప్స్, పోస్టర్ లేదా మరేదైనా ప్రత్యేక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సంబర పడుతున్నారు ఫ్యాన్స్. మరి ఎలాంటి అప్డేట్ వస్తుందో వేచి చూడాల్సి ఉంది. కాగా.. 'ఓజీ' ప్రపంచాన్ని మరింత విస్తరించే ఓజీ 2 దర్శకుడు సుజీత్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించనున్నట్లు సమాచారం.

# 'ఇరుముడి' ట్రైలర్ రెడీ




మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం 'ఇరుముడి' చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రియ భవాని శంకర్ కథానాయికగా నటిస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో సినిమాపై కూడా అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 16 లేదా 17 తేదీల్లో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను కూడా ఘనంగా నిర్వహించాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల వరుస విజయాలకు దూరమైన రవితేజకు 'ఇరుముడి' మంచి కమ్‌బ్యాక్ మూవీ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 'జన నాయగన్' కలెక్షన్స్ షాక్



తమిళ సూపర్‌స్టార్ దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. విజయ్ గతేడాది నటించిన 'ది గోట్' డివైడ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ తమిళనాడు రీజియన్‌లో ఎలాగోలా బ్రేక్ ఈవెన్ సాధించగలిగింది. కానీ 'జన నాయగన్' మాత్రం అన్ని ఏరియాల్లోను డిస్ట్రిబ్యూటర్లను తీవ్రంగా నిరాశపరిచింది. నందమూరి బాలకృష్ణ నటించిన తెలుగు హిట్ చిత్రం 'భగవంత్ కేసరి' కి రీమేక్‌గా ఈ సినిమా తెరకెక్కింది.

అయితే ఒరిజినల్ వెర్షన్‌లో ఉన్న ప్రధానమైన సోల్‌ను దర్శకుడు సరిగ్గా డీల్ చేయలేదు. ఫస్టాఫ్ ను కాస్త బాగానే హ్యాండిల్ చేసాడని అనిపించినా సెకండాఫ్ పూర్తిగా చేతులెత్తేశాడు. దాంతో ఆడియెన్స్ తో పాటు ఫ్యాన్స్ నుండి కూడా డివైడ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 203 కోట్ల థియేటరికల్ బిజినెస్ తో రిలీజ్ అయిన జననాయగన్ కేవలం రూ. 135 కోట్ల కలెక్షన్లు మాత్రమే రాబట్టింది. దీంతో డిస్ట్రిబ్యూటర్లు 25 నుంచి 30 శాతం వరకు భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. అటు థియేటర్ రన్ దాదాపు ముగింపు స్టేజ్ కు వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా బాక్సాఫీస్ ఫలితం దారుణంగా ఉంది. తెలుగు థియేటరికల్ రైట్స్‌ను రూ. 14 కోట్లకు విక్రయించగా థియేటర్ల నుంచి వచ్చిన వసూళ్లు కేవలం రూ. 6 కోట్లకే పరిమితమయ్యాయి. విజయ్ చివరి సినిమాగా ఎన్నో అంచనాలతో వచ్చిన 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద కోలుకోలేని డిజాస్టర్‌గా ముగిసింది. మన తెలుగు సినిమాను రీమేక్ చేసి దాన్ని డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేయడమే విడ్డూరం. అందుకు తగ్గట్టే కలెక్షన్స్ కూడా వచ్చాయి.